# పరివర్తన

ఏది గొప్పది— ఇవ్వడమా, తీసుకొనడమా? ఇది తెగే ప్రశ్నకాదు. ఏమైనా ఘనులైనవారికి రెండూ కష్టమే. ఇచ్చినది తీసుకొనడం మరీను.

'గంగడంటే సామాన్యుడేంకాదు. ఇవ్వాళ చెట్లోపడి చచ్చినంతమాత్రాన వాణ్ణి పిరికిపంద క్రింద జమకట్టటమేనా? మంచిచెడ్డల్ని విమర్శించుకోవాలి. రసికత తెలియని మూరులా, వాజులా ఎన్నుకుంటేనేం?' — అనుకొన్నాడు వాడు స్వగతంగా, చాపజో[illegible].



ఇదీ వాడి జీవిత కథ:

నల్లకొండల చాటున, భయంకర కీకారణ్యాల మధ్య, అడివిమృగాల పరిసరాల్లో, మేఘఖండికల్లాంటి తుప్పల్లో, కన్నుపొడుచుకున్నా కనిపించని కటికచీకట్లో, పదిమంది దొంగల తోడుతో, గంగడు, పదిగుడిసెల్లో పెద్ద గుడిసెలో నివసిస్తున్నాడు. అనాదినుంచీ వాడి వృత్తి దొంగతనం. వాళ్ల తరతరాలవాళ్లు ఈ వృత్తిలోనే గతించిపొయ్యారు. అలాగే గంగడు కూడా.

గంగడు నల్లగా తుమ్మతుప్పలా ఉండేవాడు. కండలుదేరిన కబంద హస్తాలు...వయసులోఉన్న పులినిసైతం అమాంతం గింగిరాలు కొట్టించగల శౌర్యం....సింహాన్ని జూలుపట్టుకొని వెనక్కీడ్వగల సాహసం—వాడి సొత్తు.

గంగడి పేరు వింటే అరణ్యం దద్దరిల్లేది. మదపుటేనిగ మదం దెబ్బకు దిగేది.

వాడి కోరమీసాలు, చింతనిప్పుల్లాంటి కళ్లు, వాడి గంభీరమైన నిండు విగ్రహం ఎదుటివాడి గుండెల్ని నిముసంలో పీల్చి పిప్పి చేస్తాయి.

వాడి శౌర్య సాహసాలకు యీ ఒక్క కథే తార్కాణం.

గంగడి దొంగతనానికి నల్లకొండ ప్రాంతాలన్నీ అట్టుడికిన ట్టుడికి పోతున్నాయి. వాడి పేరు వింటే పసిపిల్లలు, గుక్కత్రిప్పకుండా ఏడ్చేవాళ్ళైనా చప్పున నోరు మూస్తున్నారు. వాడు ఊళ్లోకి వెడితే జనాలు ప్రాణాలు అరచేతుల్లో చిక్కబట్టుకొనేవారు.

గంగడి దుండగాలు పెద్ద పెద్ద ఆఫీసర్ల చెవులదాకా పొయ్యినాయి. ఎంతమంది యిన్‌స్పెక్టర్లు వచ్చినా వాడి అంతూ అజా తేలటంలేదు. ఆ రోజుల్లో కాస్త ఉద్దండపిండంలాంటి యిన్‌స్పెక్టరొకడున్నాడు. వాడి పేరు ధనంజయ. వాడు పేరుమోసిన దొంగల్ని యుక్తి కుయుక్తుల్తో పట్టుకొనేవాడు.

కానీ, కానీ....ఆ ఆటలన్నీ గంగడి ముందు పారలేదు. వాడు వచ్చి మూణ్ణెల్లయినా గంగడి ఆచూకీ అన్నా తేల్చుకోలేకపొయ్యాడు. పైనుంచి ఆఫీసర్ల గూటింపు లెక్కువయినాయి. ఆఖరిసారిగా వారంరోజులు గడువిచ్చింది ప్రభుత్వం.

చివరిసారిగా ధనంజయ గుండె చిక్కపట్టుకొన్నాడు. అర్ధరాత్రి పన్నెండు గంటలకు..... ప్రపంచమంతా సుషుప్తిలో ఉన్నప్పుడు... పడుచుదంపతులు కావిలించుకు పడుకొన్న చలిరాత్రిలో....రెండు వానులనిండా పోలీసులు, అరవై తుపాకులతో అట్టహాసంగా బయలుదేరాడు.

ఆ రోజు గంగడు త్రాగుడు కైపులో తూగుతూ, సోలుతున్నాడు. ఆ రోజు రాత్రి మూడు గంటల్నుంచీ కాళీదేవికి నెత్తురుపూజ. ఒకవైపున వెగళ్లు భగ భగ మండుతున్నాయి. కత్తులు చమురుదీపాల కాంతిలో పదునుతో మిలమిలా మెరుస్తున్నాయి. కొమ్ము బూర్ల రొదకు నల్లకొండ లోయలు దద్దరిల్లుతున్నాయి.

దూరంగా మోటారుకార్ల శబ్దం. నల్లకొండ మిట్టలమీదుగా నించుని చూస్తే పాము మెలికల్లాగాఉన్న చుట్టుల్ని దాటుకొంటూ వస్తూన్న కార్లు, వాటినిండా పోలీసులు... పోలీసులు.

ఈ వార్త క్షణంలో నల్లకొండచాటున దేవరపూజ చేస్తూ తూలిపోతూ కోలాహలంగా ఉన్న గంగడి దొంగకూటానికి చేరింది. గంగడి కైపూ, గియిపూ దిగిపోయింది. కళ్లు ఎర్రగా నిప్పురవ్వల్లా జేవురించినాయి. మీసాలు మిట మిట లాడాయి. శరీరం క్రోధంతో నిండి కండలు ఉబ్బుకొచ్చినాయి. పూజను, దేవరకొలువును ఆపద్దు ఆ తుప్పలమీదుగా కొండలచాటుగా ఒక్కడే వాయువేగంతో అంబులపొదితో కాపేశాడు.

వాన్లు దగ్గరికి వస్తున్నాయి. మోటారు కార్ల హెడ్‌లైట్ల కాంతి నల్లటి కొండరాళ్ల మీద ప్రతిఫలిస్తున్నది. తుప్పలచాటున గంగడు మాటేసుక కూచున్నాడు. వాడి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, వాడి కోపతాపాలు ఎదుటివాణ్ణి అమాంతంగా అప్పడంలా విరగదీసుకొని తినాలన్నట్టున్నాయి.

---

# పెద్దిశెట్టి

---

ఇదేసమయంలో....మదించి నిద్రపోతున్న మదపుటేనుగుమీద కార్ల కాంతి పట్టంతో 'ఝుయ్యి' మని విజృంభించింది. కొండల్ని, మండల్ని తొండంతో పెళ పెళా విరగదీస్తున్నది. దాని కాళ్లకింద రాళ్లు ముక్కలవుతున్నాయి. మదపుటేనుగు కార్లకెదురుగా పరుగెత్తింది. వెర్రిమదంతో చిందులు త్రొక్కుతూ శివాలు వేస్తున్నది. తొండంతో అడ్డంవచ్చిన ప్రతివాటినీ చిందరవందర చేస్తున్నది. ముందు రెండుకాళ్లూ ఎత్తి ఘీంకరిస్తున్నది.

ముందంతా దిగంతాలవరకూ వ్యాపించిన భయంకర కీకారణ్యం. అరణ్యానికి అడ్డుకోటలు—నల్లకొండలు. కార్లు ఇక ముందుకుపోవు. దిగి నడుస్తున్నారు పోలీసులు. దిగి వ్రేలాడుతున్నాయి తుపాకులు. బూట్ల శబ్దం రాళ్లమీద ధన ధనా మ్రోగుతున్నది.

''క్విక్ మార్చ్' అంటున్నాడు ధనంజయ.

మదపుటేనుగుకు కోపం మించుతున్నది. కొండలచుట్టుగా గిరికీలు కొడుతున్నది. నల్లకొండల నల్లటిరాళ్లు దాన్నాహ్వానిస్తున్నట్లున్నాయి. తల కాసేపు....కాసేపు రాళ్లమీద మోదుకొంటున్నది.

ఇంతలో బూట్ల శబ్దం వినబడ్డది. వెర్రి గంపర్లెత్తి పోలీసులమీద విరుచుకపడ్డది. గుంపు చెల్లాచెదురయ్యింది. ముందు నడుస్తున్న ఇన్‌స్పెక్టర్ని తొండంతో లంకించుకొని చెట్లసందుల్లో, కొండ లోయల్లో, చీకటి

మీకు అత్యవసరమైన
వాటినే కొనండి
న్యాయమైన ధరలనే
చెల్లించండి
ధరలను అదుపులో
ఉంచండి

మార్గాల్లో వెర్రిమదంతో పరువులెత్తింది.

తుప్పలచాటున ఘీంకరిస్తున్న అడవి ఏనుగూ, దాన్నోట్లో పడడానికి....తొండంలో లుంగలు దిరిగి చావటానికే సిద్ధంగా ఉన్న ఒక ప్రాణీ—గంగడి కళ్లకు కనిపించాయి.

వాడేమనుకున్నాడో, ముందుకు వచ్చాడు. కోపంతో బుసలుకొట్టాడు. చావటానికి సిద్ధంగా ఉన్న ప్రాణిమీద అంతులేని జాలి గలిగింది. ఆ సమయంలో శత్రువన్న విచక్షణ జ్ఞానమే లేకపోయింది. క్రౌర్యమే తప్ప జాలిఅన్నది ఎరుగని కటికగుండెల్లో కరుణ చిందులు త్రొక్కింది.

కళ్లు ఎర్రనిప్పుల్లా మార్చాడు, ఇన్‌స్పెక్టర్ ధనంజయమీదగాదు, విజృంభించిన మదపు టేనుగమీద. గంగడు తుప్పల్లోంచి బయటికి వచ్చాడు. మదించిన ఏనుగులాగానే ఘీంకరించాడు. ఇంకొక్క నిమిషంలో ఏనుగు మేడి చెట్టు మానుకేసి కొట్టబోతూ ఉంది.

గంగడు పరిస్థితిని అవగాహనం చేసుకొన్నాడు. ఒక్క ఉదుటులో ముందుకువచ్చి పదునైన బాణంతో మదంతో ఊగిపోతూ ఒక ప్రాణిని హత్య చేయబోతున ఏనుగు ఎడంకంట్లో గురిచూసి గ్రుచ్చాడు. ఏనుగు ప్రాణం విలవిల్లాడింది. బాధతో చిందులు త్రొక్కింది. తొండంలో లుంగలుదిరిగి ప్రాణం గుప్పెట్లో పెట్టుకొన్న ప్రాణిని అమాంతం ఒక్క విసురు విసిరింది. ఆ ఊపుకు ఇన్‌స్పెక్టరు సరాసరి వెళ్లి పాడుబడ్డ కోనేటిలో విరగదీసుకబడ్డాడు.

ఏనుగు దద్దరిల్లుతూ చూస్తున్నది, కంటినుంచి కారుతున్న ఎర్రరక్తంతో. గంగడు ఏనుగు వేటుకోసం ఎదురుచూస్తున్నాడు.

ప్రాణులు రెండూ భయంతో వణుకుతూనే ఉన్నాయి. ఏనుగు, గంగడుకూడా ఒక్కసారి వెనక్కు తగ్గారు—ఏనుగు ఛెట్లల్లోకి, గంగడు కొండల్లోకి.

ఇన్‌స్పెక్టర్ ఒళ్లు హూనం అయింది. శత్రువే తన్ను రక్షించాడు. తనకన్నా తక్కువవాళ్లు, తన చెప్పుచేతల్లో మెలిగేవాళ్లముందు పరువు పోయింది. అందుకే అభిమానాన్ని వదులుకోలేక ఉద్యోగధర్మం నిర్వర్తించటంకోసం గంగణ్ణి వెదకటానికి హుకుం జారీ చేశాడు.

గంగడి కిదంతా వినిపించింది. వాడు

డొక్కుంటూ, బల్లిలా ప్రాకుతూ నల్లదిబ్బల మీదుగా నాగులయ్యమిట్ట జేరుకొన్నాడు. ఇక అక్కడ వాణ్ణి యిలాంటి ఇన్‌స్పెక్టర్లు వెయ్యి మంది పైనా పట్టుకోలేరు. పోలీసుల బాటరీ లైట్లు చెట్లమీదా, పుట్లమీదా ప్రతిఫలిస్తున్నాయి. నాగులయ్యమిట్టకూ, వాళ్లకూ కొన్నడుగులు మాత్రమే తేడా ఉంది.

గంగడి గుండెలు 'దడదడ' లాడినయి—వాడికి ప్రాణభయం అంటే ఏమిటో ఇప్పుడిప్పుడు తెలిసివస్తూంది. ఇంతమంది శత్రువుల్లో తాను పట్టుబడితే అది వాడికెంత అప్రతిష్ఠ? తాను వీళ్ల చేతికి సామాన్యంగా చిక్కడు. చిక్కితే అది తన తరతరాలవాళ్లకే తీరని మచ్చ. ఒక సామాన్యమైన ఇన్‌స్పెక్టరుముందు తాను తలవంచటమా? జరగని పని. బజార్లో వీళ్ల చేతిలో పట్టుపడి నడుస్తుంటే 'ఏడేనా గజదొంగ గంగడు!' అని లోకం పరిహసించదూ? చిన్నా, పెద్దా, ముసలీ, ముతకా వేలం వెర్రిగా ఎగబడి చూట్టమా? ఛీ, ఛీ!

నాగులయ్య మిట్టవెనుక నల్లని కాటుకలాంటి చీకటి. ఇంతమంది పోలీసులున్నా ఒక్కడూ ముందడుగు వేయలేదు. నాగులయ్యమిట్ట నాగుపాములకు పెట్టింది పేరు. పుట్ట చాటున పాము 'బుస్' మని కాటేస్తే....యింటికాడ పెళ్లాం బిడ్డలు. ఎవ్వడికీ ముందుకడుగు వెయ్యటానికి సాహసం లేదు. అంతా గుడ్లప్పగించారు.

"అలా చూస్తారేం? పదండి ముందుకు." కంఠం చించి అరిచాడు ధనంజయ.

అంతా నిశ్శబ్దం.

"ఎవరూ పలకరేం?"

సమాధానం శూన్యంలోకి చూస్తున్నట్టుంది. ఎవరూ పలకలేదు! కదల్లేదు.

నాగులయ్యమిట్ట చాటున నల్లనాగు 'బుస్' మంది. పోలీసు గుండెలు పీస్ పీస్ మన్నాయి.

ఇన్‌స్పెక్టరు ముందుక్కదిలాడు. వాడి బాణం 'ఝుయ్యి' మని వచ్చి గుండెల్లో దూసుకోవటం తప్పి కుడిచేతిలో దిగింది. సుడిగాలిలో ఒక విగ్రహం చెయ్యి దాటిపోయింది. నల్లనీడలో, నాగులయ్యమిట్టచాటున నల్లకండల విగ్రహం నల్లకొండ లోయలో దాక్కుంది. గంగడు ఎగశ్వాసతో రొప్పాడు. "చేసిన మేలు మరచిన్నాయాలు" అనుకొన్నాడు. పోలీసు గుర్రాలు దిక్కులకేసి చీకట్లో పేలుస్తున్నారు. దానికి నల్లకొండలోయలు ప్రతిధ్వనిస్తున్నాయి.

'ధన... ధన.... ధన... ధన....ధన....ధన్' మని ఒక్క గుండు కొంచెంలో జానెడెత్తుకు తలపైగా పడ్డది. గంగడు చలించలేదు. ఒక్క గుండు పదినిమిషాల తర్వాత 'ఝుయ్యి' మని వచ్చి గుండెల్లో దూసుకొంది. గంగడు విలవిలా తన్నుకొన్నాడు. బాధతో మూర్ఛిల్లాడు. రక్తం లోయనిండా పేరుకొంటున్నది. అయినా పోలీసులకు చిక్కలేదు.

ఇన్‌స్పెక్టరు గాయంతో నిరాశతో వెనక్కు మళ్లిపోయాడు—పోలీసు చక్రవర్తులతో. ఇన్‌స్పెక్టరు యింతకన్నా హేమాహేమీలను చూసినా యింత స్వార్థత్యాగినీ, శౌర్యమూర్తినీ, జిత్తులమారినీ మరెక్కడా చూడలేదు.

గంగడు రక్తప్రవాహంతో పారిపోయి వచ్చాడు. దోవపొడుగునా రక్తం కారుతూనే ఉంది. ఒక్కసారిగా రక్తం విజృంభించింది. గుండెల్లో పోలీసుల బూట్ల శబ్దం ధన ధన మంటున్నది.

వాడిలో ఎందుకో వచ్చింది పరివర్తన. ఈ రక్తం ఎందుక్కారుతుంది? ఈ దెబ్బ తనెందుకు తిన్నాడు? ఆలోచించుకున్నాడు గంగడు. వాడి హృదయాంతరంలో ఏదో గొప్ప సత్యాన్ని తెలుసుకొన్నట్టయింది.

వాడు తెలుసుకొన్నదొక్కటే—"ఇక దొంగతనం చెయ్యను దొంగతనం తప్పు" అని. దొంగతనంవల్ల తను ఎప్పుడో దిక్కులేని చావు చస్తాడు. ఇంత బ్రతుకూ బ్రతికిన తాను నీచమైన పోలీసుల చేతుల్లో, బజార్లల్లో, కళ్లు చిట్లించిచూసే జనంలో పట్టుబడి నీచంగా చూడబడతాడు.

ఇంతవరకూ చేసింది చాలు. ఇక దొంగతనం చెయ్యడు తాను. ఈ మార్పు వచ్చినతర్వాత వాడి గుండెలమీద పెద్ద బరువు దిగినట్టయింది. ఆ బాధతోనే, కారి బొట్లుపడుతున్న రక్తంతోనే ఇల్లు చేరుకున్నాడు. కడుపునిండా కల్లు తాగి దేవరకొలువుదగ్గరికి వచ్చాడు. కొలువు ఆశించినంత బాగా జరగటంలేదు. గంగడు రావటం వాళ్ల కళ్లబడింది.

సెగళ్లు భగ భగ మండుతున్నాయి. కొమ్ము బూరల రొద అడవిలోని జంతువుల గుండెల్ని హడలెత్తించేస్తున్నది. సెమళ్ల గొంతు శ్రుతిలో కోయరాణులు పాటలు పాడుతున్నారు. గంగణ్ణి చూడగనే హుషారు కాంతిపుంజంలా వాళ్ల గుండెల్లో పుంజుకుంది.

గంగడు వచ్చి పెద్ద రాతిమీద కూర్చున్నాడు. చీకట్లోకి కలయజూశాడు. ఎవరితోనూ మాట్లాడలేదు. కొంతమంది దొంగలు గంగడి గుండెలమీద గాయాన్ని జూసి "ఏమిటది?" అన్నారు.

"ఏమీలేదు." గంగడి సమాధానం స్తబ్ధంగా ఉంది.

"ఏమీ లేకపోతే ఏమిటది?" గంగడి కొడుకు ప్రశ్న.

"అది నీ కనవసరం" అన్నాడు గంగడు.

ఉడుకు నెత్తురుతో గంగడి కొడుకన్నాడు: "మన అమ్మ కాళి సాక్షిగా ఒక ప్రతిజ్ఞ చేద్దాం. మనని తీవ్ర అవమానానికి గురిచేసి, మన నాయకుణ్ణి అవమానపరిచిన పోలీసుజాతిని నిర్మూలిద్దాం. ఆ ఇన్‌స్పెక్టర్ కళ్లు పీకి వాడి బ్రతుకును గుడ్డి బ్రతుగ్గా మారుద్దాం. దొంగలు పిరికిపందలు కారని నిరూపిద్దాం."

ఇదంతా విన్నాడు గంగడు. వికటంగా నవ్వాడు. "ఆపండి, మీ తెలివి. పిరులు బయల్దేరారు! దెబ్బతిన్నది నేను. రక్తం, మానం, పరువూ, ప్రతిష్ఠా పోయింది గంగడికిగానీ, మీక్గాదు. ఇదే చెబుతున్నా. అదంటే నాకెందుకనో పరమ అసహ్యం వేస్తున్నది. ఇదిమొదలూ నేను దొంగని కాదు, మీ నాయకుణ్ణీ కాదు."

దొంగ లిదంతా వెర్రిమొఖాలేసుక విన్నారు. గంగడులేని దొంగతనం కారంలేని కైమావంటిదని వాళ్లకు తెలుసు. వాళ్లు గంగణ్ణి బ్రతిమలాడి వాడి మనసు మార్చలేకపోయ్యారు.

గంగడు లేచి చుట్టూచూచి ప్రాణభయంతో వణికిపోతున్న గొర్రెలన్నిట్నీ వదిలి చీకట్లోకి తరిమాడు. ఎవరేమన్నా వాడు లెక్కచెయ్యలేదు.

గంగడి కొడుకు ఎదురుతిరిగాడు తండ్రికి. "రా నిన్ను బలిపెడతా" నన్నాడు గంగడు కొడుకుతో. "పది మేకల్ని చంపేది—చిన్నాకణ్ణి చంపేది సమానం" అనాడు గంగడి.



రాజపుత్రస్త్రీ

చిత్రం—'కాజ' (గుంటూరు-1)

గంగడారాత్రి చెట్టు కింద పడుకొన్నాడు. జాతరాగిపొయ్యింది.

"ఇంటికి రా అయ్యా" అన్నాడు కొడుకు.

"ఇదంతా నా యిల్లు కాదా! నేను రాన్పో" అన్నాడు గంగడు. వాడికి కుంభకర్ణుడి నిద్ర పట్టింది.

అక్కడ........

ధనంజయ కోపంతో చిందులు త్రొక్కుతున్నాడు. ఈ రోజే చివరి ముట్టడి. దొరికితే గంగడు. లేక వాడి చేతుల్లో చస్తే తాను—

పొద్దు గుంకింది. పోలీసువానులు బయలుదేరినాయి. ధనంజయ రెట్టించిన ఉత్సాహంతో ఉరకలెట్టుకొంటూ వచ్చాడు.

ఆ సంగతంతా కోయగూడెంలో దుమారాన్ని లేపింది. ఈ సంగతి గంగడికి తెలిసింది. ఉరకలతో ఇంటికి పరుగెత్తుకు వచ్చాడు. కొడుకు

పోతున్నా జాతివజ్రం తన శోభను కోల్పోదు. అత్యుజ్జ్వలంగా జ్వలిస్తుంది. వృష్ణి కూడ ఉత్తమ స్త్రీరత్నం.

వృష్ణి యౌవనం కాలదేవుని ప్రభావానికి లొంగిపోలేదు. అది వరప్రభావంచే సదా ప్రౌఢంగానే ఉంది.

క్షాత్ర పుత్రులు ( పాండవులు ) అరణ్యవాసం ముగించారు. అజ్ఞాతవాస నియమం కూడ నిర్విఘ్నంగా నెరవేరింది. ఉపప్లావ్యంలో మకాం వేశారు క్షాత్రపుత్రులు. సంజయ రాయబారం ఫలహీనంగా ముగిసింది. భగవాన్ శ్రీకృష్ణుని రాయబారం కూడ విఫలమయింది.

రెండు పక్షాల్లోను సైనిక స్కంధావారాలు నెలకొల్పబడ్డాయి. కురుక్షేత్రభూములు రథచక్రఘోషణలతోను, అశ్వహేషధ్వనులతోను, ఏనుగుల ఘీంకార ధ్వనులతోను కంపించి మారుమ్రోగుతున్నాయి.

రాజమాత వృష్ణి నల్లని మేలి ముసుగు వేసుకొని ఒంటరిగా బయలుదేరింది.

క్షాత్రేయుల సైనిక స్కంధావారాన్ని దాటి వెళ్లడం సామాన్యమైన పనికాదు. సైనికులు నిద్రాహారాలు మాని సతతం అప్రమత్తులై ఉన్నారు. యాజ్ఞసేని ( ధృష్టద్యుమ్నుడు ) అప్రమత్తుడై పర్యవేక్షణ చేస్తున్నాడు.

వృష్ణి భయంతో వాణ్ణి చూచింది.

"ఎవరక్కడ? నిలబడు!" అజ్ఞాపించాడు యాజ్ఞసేని.

వృష్ణి, సర్వసేనాధిపతి ఆజ్ఞను పాటించింది. దగ్గరగా వచ్చాడు వాడు. నల్లని మేలి ముసుగుతో ఉన్న రాజమాతను పరికించాడు. 'ఎవరో శత్రుచారులు మన శిబిర రహస్యాల్ని ప్రచ్ఛన్న వేషంతో అరాతీస్తున్నారు' అని తనలో సందేహించాడు. సందేహంతోపాటు వాని పెటుల శరీరం మరింత పెరుగెక్కింది. కత్తిని ఝుళిపిస్తూ "ముసుగు తియ్యి! లేదంటే ఆ పని నేనే చేయవలసి ఉంటుంది" అన్నాడు కఠిన స్వరంతో.

# వృషాకపి

( 44 వ పేజీ తరువాయి)

"కుమారా!" అనే సంబోధన వాని కర్ణకుహరాల్లో ధ్వనించింది.

యాజ్ఞసేని స్తంభించిపోయాడు. ఆ స్వరం వానికి చిరపరిచితం.

"మాతృశ్రీ పాదాలకి యాజ్ఞసేని అభివాదన చేస్తున్నాడు. నా అపరాధాన్ని క్షమించాలి. ఇంత రాత్రి...." అని వినయంగా చెప్పి కత్తిని ఒరలో దోపాడు.

"కుమారా! నీ జాగ్రత్తని మెచ్చుకొన్నాను. నేను ఒక ముఖ్యమైన పనిమీద వెళ్లాలి. నా బాటని సరళం చేస్తావని ఆశిస్తున్నాను."

"మీకు సహాయంగా నేనే రాగలను. ఆజ్ఞ దయచేయండి."

"వద్దు, కుమారా! పంచజన పరివృతని. నాకు ఎట్టి భయమూ ఉండదు. నేను ఒంటరిగానే వెళ్తాను."

"మాతా! శత్రువుల...." అని గొణిగాడు, యాజ్ఞసేని.

"శత్రువులందరూ నా బిడ్డలేకదా, నాయనా! స్వపర విభేదం నాకు వర్తించదు" అని చెప్పి మళ్లా ఏమో ఆలోచించి రాజమాత ఇలాఅంది:

"కుమారా! నీవు నాతో యమున వరకు రా."

"మహాప్రసాదం" అని యాజ్ఞసేని ఆమెను అనుసరించాడు.

"ఈ విషయాన్ని పరమ గోప్యంగా ఉంచుతానని కత్తిని ముట్టి ప్రమాణం చేయగలవా?"

"తప్పకుండా" అని ప్రమాణం కావించాడు.

ఇద్దరూ మౌనంగా నడిచి వెళ్తున్నారు. వెన్నెలలో బాట శుభ్రంగా కన్పిస్తుంది. శత్రుశిబిరాలకు చాలా దూరంలోనుంచి నిర్జనమైన మైదానాలమీదుగా దారితీశాడు యాజ్ఞసేని.

* * * *

రాజమాత శ్రమగమనంతో వృషాకపి(కర్ణుడు) ఆశ్రమాన్ని చేరుకొంది. ఆశ్రమం నిశ్శబ్దంగా ఉంది. వృషాకపి ఆశ్రమం సైనికులతో హడావిడిగా ఉంటుందని తలచింది, రాజమాత. ఆమె ఊహ అసత్యమై ఊరుకొంది.

ఆశ్రమ ముఖద్వారం వద్ద ఒక వీరుడు పొడవైన బాణా కర్రతో కన్పించాడు.

"ఎవరు మీరు? మిత్రులా, శత్రువులా?" అని ప్రశ్నించాడు, వాడు.

"శత్రుపక్షంలోని మిత్రుణ్ణి" అని స్వరాన్ని మార్చుకొని కటువుగానే చెప్పింది, రాజమాత. ఎంత మార్చుకొన్నా ఆ ధ్వని మనోహరంగానే ఉంది.

"ఏం పనిమీద వచ్చారు? ప్రభువులు ఇంకా మేల్కొనలేదు."

"నాకు దారి ఇయ్యి. నేనే అతణ్ణి లేపుతాను. నేను మహావిపత్తులో ఉన్నాను. నాకు అతని సహాయం అవసరం."

ద్వారపాలకుడు తటపటాయించాడు. వానికేం చేయాలో తోచడం లేదు. ఆశ్రమ నియమాలను వాడు ఉల్లంఘించలేడు. తన సహాయాన్ని అపేక్షించి వచ్చిన శత్రువునైనా లోనికి ప్రవేశపెట్టాలని వృషాకపి ఆజ్ఞ. ఆ మహావీరునికి శత్రుమిత్ర భేదం లేదు. అతని సహాయం అన్నివేళలా అందరికీ దొరుకుతుంది.

"మీ చేతులో ఆయుధాలు లేవుకదా!" అని ప్రశ్నించాడు సందిగ్ధావస్థలో పడ్డ ద్వారపాలకుడు.

వృష్ణి తన మేలి ముసుగును తొలగించింది. ఉజ్జ్వలమైన ఆమె ముఖమండలం ద్వారపాలకుని కండ్లను గ్రుడ్డి చేసింది.

వాడు వినయంతో ఆమెని లోనికి పోనిచ్చాడు.

* * * *

అది విశాలమైన గది. గది గోడలకు వ్యాఘ్రచర్మాలు కప్పి ఉన్నాయి. ఒక మూల పవిత్రమైన వేదిక. దాంట్లో అగ్ని ఇంకా ఆరిపోలేదు. మరొకచోట దారు విగ్రహం ఉంది. ఆ విగ్రహానికి లోహకవచం తొడగబడి ఉంది. విగ్రహం నడుమున ఖడ్గం వ్రేలాడుతున్నది. ప్రక్కనే వజ్రశాచులాంటి ఐదడుగుల ధనుస్సు భీకరంగా ఉంది. గది నేలమీద రత్నకంబళం పరిచి ఉంది. తూర్పు దిశగా ఒక ఉన్నతమైన అరుగు ఉంది. అరుగుమీద వ్యాఘ్రాసనం పరిచి ఉంది. దానిపైన కృష్ణాజినం ఉంది.

* * * *

ఆ ఆసనంపైన వృషాకపి వీరాసనం వేసుకొని కూర్చున్నాడు. కండ్లు ముకులించే ఉన్నాయి. అతడు ధ్యానంలో ఉన్నాడో లేక నిద్రపోతున్నాడో కాని, అతని ఆకృతి గంభీరంగా కన్పడుతూంది.

రాజమాత ఆ మహావీరుని తదేకదీక్షతో

# పరివర్తన

అంబులపొదితో ఎదురయ్యాడు.

"ఎక్కడికి?" అన్నాడు గంగడు.

"దాడికి."

"ఎవరిమీదికి?"

"పోలీసులమీదికి."

"వద్దు."

"నా యిష్టం."

గంగ డేం మాట్లాడలేదు. గంగడి కొడుకూ, మిగతా కోయవాళ్లూ యుద్ధానికి బయలుదేరారు. గంగడు చీకట్లోకి చూస్తూ ఊరుకొన్నాడు. కొద్ది క్షణాల తర్వాత పోలీసు కాల్పుల ధ్వనులు విన్పించాయి. గంగడొక ప్రక్కకు ఒత్తిగిలి పండుకొన్నాడు. ఒక గంట తర్వాత ఒక కోయదొర రొప్పుతూ ఆయాసంతో లగెత్తుకు వచ్చి, "నీ కొడుకు కాల్పుల్లో చచ్చాడు" అన్నాడు.

"పీడా వదిలింది" అన్నాడు గంగడు.

వచ్చిన వ్యక్తి నిరుకారి వెనక్కు తిరిగిపోయ్యాడు.

గంగడు బాణాలు తీసుకొన్నాడు. కాళికగుడి దగ్గరికి వెళ్లాడు. బలమైన బాణంతో గుండెమీద గీరుకొన్నాడు. బలబలా దోసెడునిండా రక్తం కారింది. దాన్ని కాళిక నెత్తిమీద పోశాడు. చివరిసారిగా మ్రొక్కాడు. గబగబా బయల్దేరి, వల్లచెరువు నీళ్లు కాసిని తాగి, అగాధమైన లోయల్లో నల్లకొండల్ని, చీకటిని చూస్తూ కన్ను మూశాడు......అక్కడే.

ఆఫీసర్లందరూ ధనంజయతో అన్నారు: "పులిని వదిలేసి పిల్లను పట్టుకొన్నావు. ఆ పులి ఎప్పుడైనా విజృంభించవచ్చు" అని. వాళ్లకింకా తెలీదు—ఆ మొనగాడు పులి శాశ్వతంగా ఈ లోకాన్ని వదిలిపోయిందని. ★